# BOARD OF INTERMEDIATE EDUCATION (AP)

## HALF YEARLY EXAMINATIONS - 2021

## JUNIOR INTER TELUGU

### MODEL PAPER - 2

**Time: 3 Hours** **Max.Marks: 100**

**I. కిందివాటిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** **1 × 6 = 6**

**1.** జనులు నుతింపఁగా .......... నీకు నర్హమే

**2.** ఎన్నో యేండ్లు ........... పాషాణముల్

**II. కింది ప్రశ్నల్లో ఒకదానికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **1 × 6 = 6**

**1.** ద్రౌపది, పాండవుల పతన కారణాలను తెలపండి.

**2.** శ్మశాన వాటిక పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**III. కింది ప్రశ్నల్లో ఒకదానికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **1 × 6 = 6**

**1.** హాస్యం అంటే ఏమిటో తెలిపి సోదాహరణంగా వివరించండి.

**2.** కందుకూరి స్త్రీ జనోద్ధరణకు చేసిన కృషిని వివరించండి.

**IV. కింది ప్రశ్నల్లో రెండింటికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **2 × 4 = 8**

**1.** అంపకం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**2.** అంపకం పాఠ్యభాగం ఆధారంగా తండ్రీ కూతుళ్ల అనుబంధాన్ని వివరించండి.

**3.** ఊతకర్ర పాఠ్యభాగం ఆధారంగా వృద్ధాప్యంలో ఎదురయ్యే కష్టాలను వివరించండి.

**4.** ఊతకర్ర కథలో రచయితను ఆకర్షించిన తండ్రీ కొడుకుల అనుబంధాన్ని వివరించండి.

**V. కిందివాటిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.** **2 × 3 = 6**

**1.** శుభ గమనంబెడ సేంత కృత్యమే

**2.** ఇత్తెఱఁగు సూరి నుతుండగు నీకు నర్హమే

**3.** సౌఖ్యంబెంత క్రీడించునో

**4.** వాన్నికై వగవడొక్కడు

**VI. కింది ప్రశ్నల్లో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.** **2 × 3 = 6**

**1.** సహదేవుడు ఎలాంటి వాడు?

**2.** పార్థుడి మరణానికి కారణాలు తెలపండి.

**3.** 'సౌఖ్యంబెంత క్రీడించునో' అని జాషువా ఎందుకు అన్నారు?

**4.** శ్మశానంలో అభేద భావాన్ని తెలపండి.

**VII. కింది ప్రశ్నల్లో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.** **2 × 3 = 6**

**1.** 'హాస్యానికి ఒక ముఖ్య కారణం ఆశ్చర్యం' వివరించండి.

**2.** అసహజత్వం వల్ల కలిగే హాస్యం గురించి తెలపండి.

**3.** కందుకూరి రచనలను తెలపండి.

**4.** కందుకూరి సంస్కరణలను పేర్కొనండి.

**VIII.** కింది ప్రశ్నల్లో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 3 = 6**

**1.** తిక్కన గురించి వివరించండి.

**2.** గుర్రం జాషువా రచనలను పేర్కొనండి.

**3.** మల్లాది సుబ్బమ్మ సామాజిక సేవను వివరించండి.

**4.** మునిమాణిక్యం నరసింహారావు గురించి రాయండి.

**IX.** కిందివాటిలో ఒకదానికి లేఖ రాయండి. **1 × 5 = 5**

**1.** ఉద్యోగానికి దరఖాస్తు లేఖ రాయండి.

**2.** కళాశాల ప్రధానాచార్యులకు లేఖ రాయండి.

**X.** కింది పదాల్లో నాలుగింటిని విడదీసి సంధి పేరు, సూత్రం రాయండి. **4 × 3 = 12**

1. రూపాతిశయము 2. శోకమేల 3. దేహోద్ధతి 4. అట్లుగావున

5. పేరెన్నిక 6. పారవేయఁబడి 7. లేదిచట 8. ముడివోయిన

**XI.** కింది పదాల్లో నాలిగింటికి విగ్రహ వాక్యాలు రాసి సమాసం పేరు రాయండి. **4 × 2 = 8**

**1.** భక్తియుక్తుడు

**2.** ధైర్యలత

**3.** పుష్పవర్షము

**4.** ధైర్య స్థైర్యములు

**5.** కారుమబ్బులు

**6.** కమ్మని కలము

**7.** నల్లపూసలు

**8.** ప్రకృతి రాగము

**XII.** కింది పదాల్లో అయిదింటికి పద దోషాలను సవరించి రాయండి. **5 × 1 = 5**

1. వుడుత 2. వూరు 3. ఎంకమ్మ 4. ఎనక 5. ఇనాయక

6. బోదన 7. బాష 8. భాధ 9. సివుడు 10. స్మశానం

**XIII.** కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోకి అనువదించండి. **5 × 1 = 5**

**1.** Indian Constitution was written by Dr.B.R.Ambedkar.

**2.** Sardar Vallabhai Patel is the first home minister of India.

**3.** Amaravathi is the capital of Andhrapradesh.

**4.** Mount Everest is the highest peak in the World.

**5.** The Earth revolves around the Sun.

**XIV. కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

ప్రాణాలను కాపాడేందుకు లేదా పరిశోధనల నిమిత్తం ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తి శరీర భాగాలను అమరుస్తారు. బతికి ఉన్నవారి నుంచి కొన్ని శరీర భాగాలను తీయడం ఒక పద్ధతి. చనిపోయిన వారి నుంచి కొన్ని శరీర భాగాలను వెలికితీసి మరొకరికి అమర్చడం ఇంకో పద్ధతి. అవయవదానం ప్రక్రియ కుటుంబ సభ్యుల ఆమోదంతో పూర్తి పారదర్శకంగా జరుగుతుంది. ప్రపంచంలో తొలిసారిగా 1954లో అవయవదానం చేసిన దాత రొనాల్డ్ లీహెరిక్. స్కాట్లాండ్ దేశానికి చెందిన 107 సంవత్సరాల మహిళ తన కంటిలోని కార్నియాను దానం చేయడం ద్వారా అతివృద్ధ అవయవదాతగా చరిత్రలో నిలిచారు. అవయవదానాన్ని వ్యాపారంగా నిర్వహించడం చట్ట ప్రకారం నేరం. ఆగస్టు 13వ తేదీని అవయవదాన దినోత్సవంగా ప్రకటించి ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రశ్నలు:

**1.** ప్రపంచంలో తొలి అవయవదాత ఎవరు?

**2.** అవయవదానానికి ఎవరి అనుమతి తప్పనిసరి?

**3.** అతివృద్ధ అవయవ దాత ఏ దేశానికి చెందినవారు? వారి వయసు ఎంత?

**4.** అవయవ దానాన్ని ఏ విధంగా నిర్వహించరాదు?

**5.** ఏ రోజును అవయవదాన దినంగా ప్రకటించారు?

**XV. కిందివాటిలో అయిదింటికి ఏక వాక్య సమాధానం రాయండి.** **5 × 1 = 5**

**1.** ధర్మపరీక్ష పాఠ్యభాగ రచయిత ఎవరు?

**2.** ధర్మపరీక్షను ఏ గ్రంథం నుంచి స్వీకరించారు?

**3.** పాంచాల రాజు కుమార్తె ఎవరు?

**4.** కేతన 'దశకుమార చరిత్ర'ను ఎవరికి అంకితమిచ్చారు?

**5.** శ్మశాన వాటిక పాఠ్యభాగ రచయిత ఎవరు?

**6.** జాషువా జన్మస్థలం ఏది?

**7.** ఖండ కావ్యాలకు అఖండ ఖ్యాతిని తెచ్చిన కవి ఎవరు?

**8.** సత్కవీంద్రుడి కమ్మని కలం ఎక్కడ కరిగింది?

**XVI. కిందివాటిలో అయిదింటికి ఏక వాక్య సమాధానం రాయండి.** **5 × 1 = 5**

**1.** హాసము - హాస్యము పాఠ్యభాగ రచయిత ఎవరు?

**2.** రామాయణంలో సంజీవి పర్వతాన్ని తెచ్చినవారు ఎవరు?

**3.** సప్త సముద్రాలను ఆపోసన పట్టింది ఎవరు?

**4.** నారదుడి వీణ పేరు ఏమిటి?

**5.** మల్లాది సుబ్బమ్మ ఎక్కడ జన్మించారు?

**6.** కందుకూరిని గద్య తిక్కన అని ఎవరు శ్లాఘించారు?

**7.** కందుకూరి సతీమణి పేరేమిటి?

**8.** నేను ఫెమినిస్టుని, హ్యూమనిస్టుని అని ప్రకటించుకున్నవారు ఎవరు?

రచయిత: ఎం.మహేశ్వర నాయుడు